జనగామ తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

దేవాదుల నీటితో చెరువులు నింపాలి

తహసీల్దార్‌కు సీపీఎం వినతి

జనగామ, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ) : మండలంలోని చెరువులు, కుంటలను దేవాదుల ప్రాజెక్టు నీటితో నింపి పంటలకు సాగునీరందించాలని సీపీఎం జనగామ మండల కార్యదర్శి బోడ నరేందర్, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ వెంకటేశ్‌కు వారు వినతి పత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ మండలంలో 17పెద్ద చెరువులు, 30కి పైగా చిన్న చెరువులు, కుంటలను గోదావరి జలాలతో నింపి ఎండిపోతున్న పంటలకు నీరందించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జనగామ ప్రాంతంలో వరి ప్రధాన పంటగా ఉందన్నారు. బోరు బావులు, వాగుల ద్వారా 20వేల హెక్టార్లలో సాగు చేస్తున్నారని తెలిపారు. సాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. గతంలో వడగండ్ల వానతో వేలాది ఎకరాల్లో పంట నష్టం జరిగినందున ప్రభుత్వం పరిశీలించి పరిహారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమం లో సీపీఎం నాయకులు పోతుకునూరి ఉపేందర్, కిష్టయ్య, కాసాని మల్లేశ్, కల్యాణం లింగం, మల్లయ్య, యాదగిరి, రాములు, అంజయ్య, పోచయ్య పాల్గొన్నారు.

చెరువులు నింపాలి..

బచ్చన్నపేట, ఫిబ్రవరి 27 : దేవాదుల ప్రాజెక్టుల ద్వారా మండలంలోని అన్ని గ్రామాల చెరువులు, కుంటలను గోదావరి జలాలతో నింపి సాగునీరందించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చుంచు విజేందర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మంగళవారం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ విశాలాక్షికి అందించారు. విజేందర్ మాట్లాడుతూ ఎండల తీవ్రతతో చెరువుల్లోని నీరు ఇంకిపోతున్నదన్నారు. మండలంలో 9పెద్ద చెరువులు, 30కి పైగా కుంటలు ఉన్నాయని, వీటిలో దేవాదుల నీటిని నింపాలన్నారు. పంటలు ఎండిపోకుండా సాగునీరందించాలని ఆయన కోరారు.కార్యక్రమంలో మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్, ఎల్లయ్య, బలరాం, రాములు, పర్వతం నర్సింహులు, మల్లేశ్ పాల్గొన్నారు.

బచ్చన్నపేట : విద్యార్థులకు పరీక్ష కిట్లు అందిస్తున్న ఎంపీపీ నాగజ్యోతీకృష్ణంరాజు, రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి

నర్మెటలో పరీక్ష కిట్లు అందిస్తున్న జడ్పీటీసీ శ్రీనివాస్‌నాయక్, అధికారులు

తరిగొప్పులలో పరీక్ష కిట్లు ఇస్తున్న ఎంపీపీ హరిత, జడ్పీటీసీ పద్మజ

విద్యార్థులకు ఎమ్మెల్యే పల్లా చేయూత

- ప్రభుత్వ పాఠశాల్లో ఎగ్జామ్స్ కిట్ల అందజేత
- టెన్త్ విద్యార్థులు 10/10 జీపీఏ సాధించాలి
- జనగామ ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి పిలుపు

జనగామ, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ) : ప్రజలకు విద్య, వైద్యం ప్రధాన ధ్యేయంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ముందుకెళ్తున్నారు. జనగామ నియోజకవర్గ ప్రజలకు ఓ వైపు నీలిమ హాస్పిటల్ ద్వారా ఉచిత వైద్య సేవలందిస్తూనే మరో వైపు అనురాగ్ యూనివర్సిటీ ద్వారా విద్యనందిస్తున్నారు. నియోజవర్గ పరిధిలోని సర్కారు స్కూళ్లలో చదువుతున్న విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ కల్పించేలా దృష్టి సారించారు. తన వంతుగా టెన్త్ విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లను అందిస్తూ అండగా నిలుస్తున్నారు. పదో తరగతి అభ్యాసం విద్యార్థి జీవితంలో కీలకమని, త్వరలో జరగబోయే పరీక్షలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు 10/10 జీపీఏ సాధించి పాఠశాలలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆకాంక్షించారు.

కష్టపడి కాదు..ఇష్టపడి చదవాలి : పల్లా

జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే విద్య వల్లనే సాధ్యమని, అందుకే విద్యార్థులు కష్టపడి కాదు.. ఇష్టపడి చదవాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రోత్సాహం అందించేలా తన వంతుగా మంగళవారం నియోజకవర్గంలోని జనగామ, బచ్చన్నపేట, తరిగొప్పుల, నర్మెట మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని ఆయన పంపిణీ చేయించారు. ఆయా మండలాల ప్రజాప్రతినిధులు విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందచేశారని చెప్పారు. బంగారు భవితకు పునాదైన పదో తరగతి పరీక్షలు బాగా రాయాలని, రాబోయే రోజుల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎమ్మెల్యే పల్లా ఆకాంక్షించారు.

జనగామలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్ష కిట్లు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జమున, కౌన్సిలర్లు

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంపీపీ బావండ్ల నాగజ్యోతీకృష్ణంరాజు, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సహకారంతో బచ్చన్నపేట మండలంలోని 12 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన 351మంది పదో తరగతి విద్యార్థులకు మంగళవారం పరీక్ష కిట్లు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరిత విధానాలు అవలంభిస్తున్నదన్నారు. శ్రీనిధి గార్డెన్స్‌లో అన్ని గ్రామాల టెన్త్ విద్యార్థులను పిలిచి భోజనాలు పెట్టి కిట్లు ఇద్దామని సమావేశం ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ నేతలు ఉద్దేశ పూర్వకంగా రద్దు చేయించారని విమర్శించారు. ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచిన పల్లాపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే ప్రతి పాఠశాలకు వెళ్లి కిట్లు అందించామని వివరించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు చల్లా శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ అనిల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, నాయకులు కృష్ణంరాజు, ఈదులకంటి ప్రతాప్‌రెడ్డి, సిద్దిరాంరెడ్డి, మల్లారెడ్డి, తిరుమల్‌రెడ్డి, నరేందర్, షబ్బీర్, ఉపేందర్‌రెడ్డి, రమేశ్, గోపాల్, హరిప్రసాద్, లక్ష్మణ్‌గౌడ్, శివకుమార్, మల్లారెడ్డి, సిద్ధారెడ్డి, శ్రీనివాస్, కాళ్ల రవి, వెంకట్‌రెడ్డి, కైసర్, కనకయ్య, పడిగెల కరుణాకర్ రెడ్డి, నోడల్ అధికారి మూర్తి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి, ఉపాధ్యాయుడు చంద్రశేఖర్‌రావు పాల్గొన్నారు.

నర్మెటలో..

నర్మెట : ఉన్నత విద్యను అభ్యసించేందుకు పదో తరగతి ఫలితాలు ఎంతగానో దోహదపడుతాయని జడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, జడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాల, మచ్చుపహాడ్, హన్మంతాపూర్, వెల్దండ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష కిట్లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి వెంకట్‌రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శరత్‌కుమార్, వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, ఉపాధ్యాయుడు సదానందం, సీఆర్‌పీ దయాకర్ పాల్గొన్నారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల : ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సహకారంతో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 146 మంది టెన్త్ విద్యార్థులకు మంగళవారం పరీక్ష కిట్లు అందజేశారు. ఎంపీపీ జొన్నగోని హరిత, జడ్పీటీసీ ముద్దసాని పద్మజ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న టెన్త్ విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జొన్నగోని సుదర్శన్‌గౌడ్, ముద్దసాని వెంకట్‌రెడ్డి, చెన్నూరి సంజీవ, ఎంపీటీసీలు భూక్యా జూంలాల్ నాయక్, తూపాకుల మంగ,,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్ రెడ్డి, అధికార ప్రతినిధి చిలివేరు లింగం, మండల కోఆర్డినేటర్ జొన్నగోని కిష్టయ్య గౌడ్, చేర్యాల మార్కెట్ డైరెక్టర్ వంగ రామరాజు, మాజీ ఫ్యాక్స్ చెర్మన్ అర్జుల సుధాకర్‌రెడ్డి, నాయకులు తాళ్లపల్లి రాజేశ్వర్ గౌడ్, భూస యాదయ్య, ఏడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, అంకం రాజారాం పాల్గొన్నారు.

గడ్డం సమ్మయ్యను సన్మానిస్తున్న త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, దర్శకుడు సుకుమార్

కళారంగానికి వన్నె తెచ్చిన గడ్డం సమ్మయ్య

త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి

దేవరుప్పుల, ఫిబ్రవరి 27: అంతరించిపోతున్న ప్రాచీన జానపదకళలకు పూర్వవైభవం తేవడమేగాక చిందు యక్షగానానికి వన్నె తెచ్చిన గడ్డం సమ్మయ్యకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం ఆనందకరమని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు. ఓరుగల్లు సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం హనుమకొండలో ఆత్మీయ పౌర సన్మానం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన గడ్డం సమ్మయ్యను ఘనంగా సత్కరించారు. ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ రామాయణ, మహాభారత, భాగవత ఇతిహాసాలను చిందు యక్షగాన రూపంలో ప్రదర్శించడంతోపాటు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తన కళలతో అవగాహన కల్పిస్తున్న సమ్మయ్య అభినందనీయుడన్నారు. అంతకు ముందు మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు స్వగృహంలో గడ్డం సమ్మయ్యను సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీనివాస్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బ రాజశేఖర్, మాజీ మంత్రి గుండె విజయరామారావు పాల్గొన్నారు. అలాగే సమ్మయ్యను ప్రముఖ సినీదర్శకుడు, రచయిత సుకుమార్ మంగళవారం హైదరాబాద్‌లో ఘనంగా సన్మానించారు. తన సినిమాలో గడ్డం సమ్మయ్యకు అవకాశం కల్పిస్తానని చెప్పారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
jobs Apply Now!
★Wanted PRO's for Degree and Junior College Admissions (20 years Experience) Cont: 8121554649, 9391660036.
NTW-323172

★Urgent Requirement for ICIC, HDFC, AXIS, INDUSIND Bank's Loans. Need Exp. & Fresher Female Tele-Callers, Sal+Inc. etc., Job Location: HNK, Cont: +91 8712312528.
NTW-5693

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319447

CHANGE OF NAME
★I, SYED KHAJA ZAINULABDDIN JAVID, R/o. 3-1-279/3, Kakatiya Cly., Hanamkonda, TS. I am Changing My Father Name from SYED KHAJA ABDUL RASHEED to (Late) SYED ABDUL RASHEED QUADRI.
NT-311632

CHANGE OF NAME
I, VULLI KIRANKUMAR, S/o. VULLE KRISHANAIAH (New Name), previously called VULLE KIRAN KUMAR, S/o. VULLE KRISHANAIAH (Old Name), and R/o. H.No. 5-1-99/3, Seva Nagar, Maripeda Banglow, Beside Old Indane Gas, Maripeda Mandal, Mahabubabad Dist.-506315, T.S., India. and solemnly declare

PLOT FOR SALE

★2 ఎకరాల 23 గుంటల వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. రామప్ప గుడికి 1.5 kms సమీపంలో, వెంకటాపూర్, ములుగు (D), వరంగల్. సంప్ర: 8686589800.
NTW-323173

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

ఇంటర్ విద్యార్థులకు 'బెస్ట్ ఆఫ్ లక్'

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ) : ఇంటర్ విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన చేస్తూ విద్యార్థులకు బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు. 'మీరు ఇన్నాళ్లు పడిన కష్టానికి తగిన విజయం మీకు అందాలని కోరుకుంటున్నా. మీ భవిష్యత్‌కు కీలకమైన మలుపు ఇది.. పరీక్ష హాల్‌కు సకాలంలో చేరుకోండి, ప్రశాంతంగా పరీక్షలు రాస్తే మీ లక్ష్యం తప్పక నెరవేరుతుంది..' అని ఎమ్మెల్యే పల్లా పేర్కొన్నారు.

జిల్లాలో పలువురు ఎస్సైల బదిలీ

లింగాలఘనపురం, ఫిబ్రవరి 27 : జనగామ జిల్లాలో పలువురు ఎస్సైలను బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్‌ఝా మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. లింగాలఘనపురం ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న ప్రవీణ్‌ను వరంగల్ వీఆర్‌కు బదిలీ చేశారు. ఆయన స్థానంలో నర్సంపేట ఎస్సైగా పని చేస్తున్న చింత రాజును నియమించారు. జఫర్‌గఢ్ ఎస్సైగా పని చేస్తున్న మహేందర్‌ను నెక్కొండకు బదిలీ చేయగా, ఆయన స్థానంలో నర్సంపేట ఎస్సైగా పని చేస్తున్న ఎస్ రవిని నియమించారు. రఘునాథపల్లి ఎస్సైగా పని చేస్తున్న రఘుపతిని ఖానాపూర్‌కు బదిలీ చేయగా, ఆయన స్థానంలో వీఆర్ వరంగల్‌లో ఉన్న నరేశ్‌ను నియమించారు. చిల్పూరు ఎస్సైగా పనిచేస్తున్న వినయ్‌కుమార్‌ను బదిలీ చేయగా, ఆయన స్థానంలో వరంగల్ వీఆర్‌లో ఉన్న ఎం రాజేందర్‌ను నియమించారు. జనగామలో ఎస్సైగా పనిచేస్తున్న గూడ అరుణను చెన్నారావుపేటకు బదిలీ చేశారు.

అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

బచ్చన్నపేట, ఫిబ్రవరి 27 : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కర్ల కృష్ణవేణి తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ 6నుంచి 10వ తరగతి వరకు ఖాళీ సీట్ల భర్తీకి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఆమె వెల్లడించారు. మార్చి 2వ తేదీ లోపు దరఖాస్తు చేయాలని, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 7న ఉంటుందని కృష్ణవేణి తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరికి జైలు, జరిమానా

రఘునాథపల్లి, ఫిబ్రవరి 27 : మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి ఒక రోజు జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలిచ్చినట్లు ఎస్సై రఘుపతి తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన తరిగొప్పుల సుధాకర్ ఈ నెల 26న మద్యం సేవించి వాహనాన్ని నడుపుతూ పోలీసులకు చిక్కాడు. అతడిని మంగళవారం జనగామలోని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ వెంకట్రాంనర్సయ్య ఎదుట హాజరుపర్చారు. సుధాకర్‌కు ఒక రోజు జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించారు.

విద్యార్థులకు పండ్లు పంపిణీ

బచ్చన్నపేట, ఫిబ్రవరి 27 : మండలంలోని రామచంద్రాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం పండ్లు పంపిణీ చేశారు. పూర్వ విద్యార్థులు రూ.1500 వెచ్చించి ఆపిల్స్, అరటిపండ్లు అందించారు. హెచ్‌ఎం శ్యాంమోహన్‌రాజ్, గ్రామస్తులు చంద్రమౌళి, వినోద్, బాలరాజు, గొట్టె ఆంజనేయులు, అంగన్‌వాడీ టీచర్ సునీత పాల్గొన్నారు.

హైకోర్టు ఏజీపీగా కట్టా రాధా సందీప్తిరెడ్డి


రాధా సందీప్తిరెడ్డికి బొకే అందిస్తున్న మార్నేని వెంకటేశ్వర్‌రావు, మేటి చిరంజీవి, కట్టా రవీందర్‌రెడ్డి, మహేశ్‌గౌడ్

వరంగల్ లీగల్, ఫిబ్రవరి 27: హైకోర్టు ఏజీపీగా కట్టా రాధా సందీప్తిరెడ్డి నియమితులయ్యారు. జఫర్‌గఢ్ మండలం వెంకటాపూర్‌కు చెందిన ఆమె బీటెక్, పీజీడీసీఎల్ అండ్ ఐపీఆర్ డిప్లొమాతోపాటు కాకతీయ యూనివర్సిటీలో ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం క్రిమినల్ లా పూర్తి చేసి హనుమకొండలో న్యాయవాద వృత్తి కొనసాగిస్తున్నారు. ఆమె సేవలను గుర్తించిన ప్రభుత్వం హైకోర్టు ఏజీపీగా నియమించింది. ఆమెకు టీపీసీసీ సెక్రటరీ మార్నేని వెంకటేశ్వర్‌రావు, ఐనవోలు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేటే చిరంజీవి, యూత్ కాంగ్రెస్ లీడర్ కట్టా రవీందర్‌రెడ్డి, పార్టీ ఐనవోలు మండల అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ బొకే అందించి అభినందించారు.

ప్రశాంతంగా పరీక్షలు రాయాలి

పాలకుర్తి, ఫిబ్రవరి27: విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని మండల నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్య అన్నారు. మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు గంట రవీందర్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్, పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని ఉచితంగా అందించారు. పాఠశాల ప్రత్యేక అధికారి నవీన, స్కూల్ కాంప్లెక్స్ ఇన్‌చార్జి శోభ, రాపాక అనిల్ పాల్గొన్నారు.

నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

- నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదు
- ఇంటర్ బోర్డు అధికారుల వెల్లడి

స్టేషన్‌ఘన్‌పూర్ : ఇన్విజిలేటర్లకు సూచనలిస్తున్న ప్రిన్సిపాల్ కాళహస్తి

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 27 : ఈ నెల 28వ తేదీ నుంచి జరిగే ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. గురుకుల కళాశాలలో ఇంటర్‌తోపాటు వొకేషనల్ విద్యార్థులు 371 మంది, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 222మంది, మోడల్ స్కూల్‌లో 318మంది పరీక్ష రాయనున్నారు. ఇందుకోసం 41మంది ఇన్విజిలేటర్లు, ప్రతి రోజూ సిట్టింగ్ స్క్వాడ్ విధులు నిర్వహించనున్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో ప్రశ్న పత్రాలను ఓపెన్ చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఇంటర్ బోర్డు జిల్లా పరీక్షల అధికారి బైరి శ్రీనివాస్ మంగళవారం పరీక్ష సెంటర్లలో ఏ ర్పాట్లను పరిశీలించారు. ఈ సారి ప్రతి పరీక్ష కేంద్రానికి స్పెషల్ ఆఫీసర్‌ను నియమించి పర్యవేక్షించనున్నారు. ఉదయం 9 గంటలకు పరీక్ష ప్రారంభం కానుండగా 8.30గంటల నుంచి విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఇస్తారు. నిమిషం ఆలస్యమైనా అనుమతించరని స్టేషన్‌ఘన్‌పూర్ జూనియర్ కళాశాల ప్రి న్సిపాల్ కాళహస్తి తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు ఒత్తిడికి లోనైతే 14416 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేస్తే మనోధైర్యం కల్పిస్తామన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పోలరాజ్ తెలిపారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలతోపాటు సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల కళాశాల, కేజీబీవీ, మోడల్ కళాశాలకు చెందిన ఫస్టియర్ విద్యార్థులు 317 మం ది, సెకండియర్‌లో 338మంది పరీక్షలు రాయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో తహసీల్దార్ అంబటి ఆంజనేయులు కళాశాలలను సందర్శించి పరీక్షల ఏర్పాట్లను ప రిశీలించారు. ఆయన వెంట ఆర్ఐ అనిల్‌బాబు, అధ్యాపకులు ఉన్నారు.


జఫర్‌గఢ్‌లోని కళాశాలను పరిశీలిస్తున్న తహసీల్దార్

పాలకుర్తిలో..

పాలకుర్తి రూరల్ : ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల(వెలుగు) ప్రిన్సిపాల్ అనుముల లక్ష్మి తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఇంటర్ ఫస్టియర్‌లో 255మంది విద్యార్థులు, సెకండియర్‌లో 271మంది పరీక్షలు రాయనున్నారని చెప్పారు. విద్యార్థులు ఉదయం 8.30 గంటల వరకే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పాలకుర్తిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలోనే పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఇదిలా ఉండగా పరీక్ష కేంద్రాన్ని తహసీల్దార్ వెంకటేశం, సీఐ గట్ల మహేందర్‌రెడ్డి, ఎస్సై ఎం సాయిప్రసన్న కుమార్ పరిశీలించారు.

'మహా పాదయాత్రను విజయవంతం చేయాలి'

రఘునాథపల్లి, ఫిబ్రవరి 27: వచ్చే నెల 1 నుంచి ఆల్ ఇండియా ఓబీసీ జేఏసీ నేతృత్వంలో చేపట్టే మహా పాదయాత్రను జయప్రదం చేయాలని ఆల్ ఇండియా ఓబీసీ జాక్ వైస్ చైర్మన్ పటేల్ వనజక్క పిలుపునిచ్చారు. మండలంలోని ఖిలాషాపురంలో దీనికి సంబంధించిన కరపత్రాన్ని మంగళవారం ఆవిష్కరించారు. వనజక్క మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా వెనుకబడిన తరగతుల కులాలు అన్నిరంగాల్లో అట్టడుగు స్థాయిలో ఉన్నారన్నారు. రాష్ట్రంలోని బీసీలను చైతన్యపర్చేందుకు మహా పాదయాత్ర చేపట్టామని వివరించారు. కార్యక్రమంలో ఓబీసీ జాక్ కార్యనిర్వాహక సభ్యులు చింతకింది కుమారస్వామి, చాపర్తి కుమార్, సింగారపు అరుణ, తాటికొండ సద్గుణ, సంగెం స్వరూప, ఉపసర్పంచ్ అలిబెల్లి సుధాకర్, నాసగోని మల్లేశం, కావటి రమేశ్‌యాదవ్, మంద వెంకటస్వామి, శాగ అంజయ్య, అశోక్, నక్క శంకరయ్య, మహిళలు పాల్గొన్నారు.

ఆరేళ్లకు ఓపెన్ చేసిన లింగంపల్లి జాతర హుండీ

- తడిసి దెబ్బతిన్న నోట్లు
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని భక్తుల డిమాండ్


దెబ్బతిన్న 7వ నంబర్ హుండీ డబ్బులు

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 27 : రెండేళ్లకోసారి జరిగే సమ్మక్క జాతరలో భక్తులు కానుకలను హుండీల్లో వేస్తుండగా, వాటిని లెక్కించాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహించిన ఉదంతమిది. వివరాల్లోకి వెళ్తే.. చిల్పూరు మండలం లింగంపల్లిలో 2018లో జరిగిన వనదేవతల జాతరలో పది హుండీలను ఏర్పాటు చేయగా అందులో 7వ నంబర్ హుండీని నేటికీ లెక్కించలేదు. హుండీని ఓపెన్ చేసి లెక్కించడం మరిచిపోయారా.. లేక దానిని తమ అవసరాలకు వినియోగించుకోవాలనుకున్నారా..? తెలియదు కానీ హుండీని చిల్పూరు బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో భద్రపరిచారు. 2018లో జరిగిన సమ్మక్క జాతరకు చిల్పూరు ఈవోగా పని చేసిన అధికారి జాతరకు ఇన్‌చార్జిగా వ్యవహరించారు. కాగా లింగంపల్లి జాతర హుండీ లెక్కింపు సమయంలో 7వ నంబరు హుండీని ఓపెన్ చేయలేదు. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన జాతరకు సంబంధించిన హుండీల లెక్కింపు సందర్భంగా మంగళవారం చిల్పూరు బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆరేళ్ల క్రితం నాటి హుండీ ఉందన్న విషయం తెలుసుకున్న అధికారులు లింగంపల్లి జాతరకు సంబంధించిన ఇన్‌చార్జి ఈవో వంశీ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఆ హుండీని తెప్పించుకుని తెరవగా అందులో భక్తులు వేసిన డబ్బులు పూర్తిగా దెబ్బతిన్నాయి. వీటిని గ్రామస్తుల సమక్షంలో లెక్కిస్తామని ఈవో వంశీ తెలిపారు. హుండీ లెక్కింపులో నిర్లక్ష్యం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ముగిసిన జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

జనగామ, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ) : మూడు రోజులుగా జిల్లా కేంద్రంలోని ఇండోర్ మినీ స్టేడియంలో జరుగుతున్న తిప్పారపు పాల్ స్మారక జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు మంగళవారం ముగిశాయి. మంగళవారం జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో జిల్లా యువజన, క్రీడాల అధికారి వెంకట్‌రెడ్డి, అర్బన్ సీఐ రఘుపతిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్ పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గోపగోని సుగుణాకర్, జనగామ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు శాంసన్, జనగామ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి మనోజ్‌కుమార్, కానుగంటి శేఖర్, పోతర్ల వినోద్, హరీశ్, డాక్టర్ కమల్, డాక్టర్ లింగమూర్తి, అజీమ్, అప్సర్, నూరుద్దీన్, బాబా తదితరులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియాలో జిల్లా పీఈటీలు..

అస్సాం రాష్ట్రంలోని గువాటిలో జరుగుతున్న కేలో ఇండియా యూనివర్సిటీ క్రీడలు అథ్లెటిక్స్ విభాగానికి సాంకేతిక నిపుణులుగా జిల్లాకు చెందిన వంచా చంద్రశేఖర్‌రెడ్డి, ఆవుల అశోక్ ఎంపికై సేవలందిస్తున్నారు. ప్రతిష్ఠాత్మకమైన కేలో ఇండియా యూనివర్సిటీ క్రీడలలో భాగస్వాములవుతున్న వ్యాయామ ఉపాధ్యాయులను జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పెద్ది వెంకటనారాయణగౌడ్, గంగిశెట్టి మనోజ్‌కుమార్, తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు గోర్సింగ్, హనుమంతరావు, కిరణ్, సుధారాణి, ప్రవీణ్, రంజిత్, సురేశ్, గజల్ రాజు, సంగీత, మాధురి, మాధవి, వీర్యానాయక్, పాండ్యా తదితరులు అభినందించారు.

రఘునాథపల్లి ఎంపీడీవోగా శ్రీనివాసులు

శ్రీనివాసులు

రఘునాథపల్లి, ఫిబ్రవరి 27: ఎంపీడీవోగా గార్లపాటి శ్రీనివాసులు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న హసీం బదిలీపై ఆత్మకూరుకు వెళ్లారు. ఈ నేపథ్యంలో గుండాలలో ఎంపీడీవోగా విధులు నిర్వర్తిస్తున్న గార్లపాటి శ్రీనివాసులు రఘునాథపల్లికి బదిలీపై వచ్చారు. నూతన ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులుకు పంచాయతీ కార్యదర్శులు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

రేణుకాఎల్లమ్మ ఆలయ కమిటీ ఎన్నిక

చిల్పూరు, ఫిబ్రవరి 27 : మండల కేంద్రంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయానికి నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా కుర్ర భాస్కర్‌గౌడ్, చైర్మన్‌గా మోడం విజయభాస్కర్‌గౌడ్, వైస్ చైర్మన్‌గా నారగోని పరమేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నారగోని రాములుగౌడ్, కార్యదర్శిగా మాచర్ల స్వామిగౌడ్, కోశాధికారిగా పొన్నం కుమారస్వామిగౌడ్, కార్యవర్గ సభ్యులుగా సట్ల భాస్కర్‌గౌడ్, సట్ల సురేశ్‌గౌడ్, మాచర్ల అనిల్‌గౌడ్, రమేశ్‌గౌడ్, తాళ్లపల్లి రమేశ్‌గౌడ్, నారగోని వెంకన్న ఎన్నికయ్యారు. ఆలయ ఆవరణలో ఎల్లమ్మ విగ్రహం, పుట్ట నిర్మాణానికి మాచర్ల చందన-సతీశ్‌కుమార్, కూతురు మాచర్ల శివార్పిత, కుమారుడు మాచర్ల నాగరంజన్ విరాళంగా రూ.2,51,166 అందించారు. మరోవైపు నారగోని గాయత్రి-రవిచంద్ర, కుమారుడు నారగోని అనిరుధ్ రూ. 25,116 విరాళంగా అందించారు. కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు గనగోని రమేశ్‌గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు నారగోని రాజుగౌడ్, చిల్పూరు గౌడ సంఘం అధ్యక్షుడు మాచర్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గనగోని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌లో కాపర్ వైర్ చోరీ

జఫర్‌గఢ్, ఫిబ్రవరి 27 : మండలంలోని తిమ్మంపేటలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్ వైర్ చోరీకి గురైంది. వివరాల్లోకి వెళ్తే.. తిమ్మంపేటకు చెందిన రైతు మంద మల్లేశం మంగళవారం ఉదయం తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లగా సమీపంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పైకప్పు తెరిచి ఉంది. దీనిని అతడు పరిశీలించగా కాపర్‌వైర్ లేదు. చోరీ జరిగిందని గమనించి సంబంధిత అధికారులకు సమాచారం అందించాడు. దీంతో ట్రాన్స్‌కో ఏఈ విశ్వసాహితి, సిబ్బందితో వచ్చి పరిశీలించారు. ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్ వైర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారని తెలుసుకున్నారు. దీనిపై రైతు మంద మల్లేశం పోలీస్ స్టేషన్‌లో, ఏఈ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.

అన్నకు తలకొరివి పెట్టిన చెల్లెలు

కొలుకొండలో విషాదం

దేవరుప్పుల, ఫి బ్రవరి 27: తోడబుట్టిన అన్న అనారోగ్యంతో మృతి చెంద గా దహన సంస్కారా లు నిర్వహించేందు కు ఎవరూ లేకపోవడంతో చెల్లెలు తలకొరివి పెట్టిన ఘటన మండలంలోని కోలుకొండలో విషాదాన్ని కలిగించింది. వివరాల్లోకి వెళ్తే.. కోలుకొండకు చెందిన మాచర్ల ఎల్లయ్య(45)కు వివాహం కాలే దు. సోదరి భాగ్యకు ఇదే మండలంలోని అప్పిరెడ్డిపల్లిలో బంధువు కు మారుడితో వివాహం చేశారు. కొంతకాలం క్రితం తండ్రి మృతి చెందగా, తల్లి నడువలేని స్థితిలో మంచం పట్టింది. ఈ నేపథ్యంలో ఎల్లయ్య అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న చెల్లెలు భాగ్య కొలుకొండకు చేరుకుని అన్నీ తానై దహన సంస్కారాలు నిర్వహించింది. ఈ ఘటన స్థానికుల హృదయాలను ద్రవింప చేసింది.